

# పద్దెనిమిదేళ్ల విరామం తర్వాత..

**18ఏళ్ల విరామం** తర్వాత చిరంజీవితో జతకట్టనున్నారు త్రిష. 2006లో వచ్చిన 'స్టాలెన్' తర్వాత వాళ్లిద్దరూ మళ్లీ స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. కెరీర్ లాంగ్విటీలో వీర్దిదరూ ఎవరితో ఎవరూ తీసిపోరనే చెప్పాలి. ఆ విషయంలో హీరోల్లో చిరంజీవి టాప్‌లో ఉంటే, హీరోయిన్లలో త్రిష నంబర్‌వన్ ప్లేస్‌లో ఉన్నారు. నేటికీ తరగని స్టార్ స్టేటస్ మెగాస్టార్‌ది అయితే, ఇప్పటికీ తరగని అందం త్రిషది. వీరిద్దరి కలయికకు 'విశ్వంభర' వేదికైంది. వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రంలో అనుష్క, మృణాల్ ఠాకూర్.. ఇలా చాలామంది హీరోయిన్ల పేర్లు వినపడ్డాయి. అన్నిటికీ చెక్ పెడుతూ త్రిషను రంగంలోకి దింపేశారు దర్శకుడు వశిష్ఠ. యూవీ క్రియేషన్స్‌తోపాటు చిరంజీవి కుమార్తె సుస్మిత సొంత నిర్మాణ సంస్థ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ఇటీవలే మొదలైంది. చిరంజీవి కూడా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. అడ్వంచరస్ సోషియోఫాంటసీ కథాంశంతో రూపొందుతోన్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. వీటికి తోడు త్రిష కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగం అవ్వడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. వచ్చే ఏడాది జనవరి 10న సంక్రాంతి కానుకగా సినిమాను విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## రెండు కోట్ల అభిమాన గణం



అగ్ర హీరో విజయ్ దేవరకొండ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు. తన సినిమాల విశేషాలను అభిమానులతో పంచుకోవడంతో పాటు సోషల్ ఇష్యూస్ మీద కూడా స్పందిస్తుంటారు. తాజాగా ఆయన ఇన్‌స్టాగ్రామ్‌లో మరో మైలురాయిని చేరుకున్నారు. ఈ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌పై ఆయన్ని అనుసరించే అభిమానుల సంఖ్య 21 మిలియన్స్‌కు చేరుకుంది. అల్లు అర్జున్ తర్వాత తెలుగులో ఆ స్థాయిలో ఫాలోవర్స్‌ను సంపాదించుకున్న హీరోగా విజయ్ దేవరకొండ నిలిచారు. ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా వ్యక్తపరచడం, రాజీలేని వ్యక్తిత్వం ఆయనకు తిరుగులేని అభిమానగణాన్ని తెచ్చిపెట్టాయి. తెలుగుతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా విజయ్ దేవరకొండకు అభిమానులున్నారు. ప్రస్తుతం ఆయన 'ఫ్యామిలీ స్టార్' చిత్రంలో నటిస్తున్నారు. పరశురామ్ దర్శకత్వంలో దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది.



## ఐఐటీ స్టూడెంట్స్ కథ

బోధిసత్వ శర్మ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'ఆల్ ఇండియా ర్యాంక్'. వరుణ్ గ్రోవర్ తొలిసారి దర్శకత్వం వహించారు. గ్రోవర్ ఇంతకుముందు 'మసాన్', 'సేక్రేడ్ గేమ్స్' సినిమాలకు కథ అందించి గుర్తింపు తెచ్చుకున్నారు. 'ఆల్ ఇండియా ర్యాంక్'లో ఐఐటీ ఔత్సాహిక విద్యార్థుల వాస్తవిక ప్రయాణాన్ని చూపించనున్నారు. తల్లిదండ్రుల ఒత్తిడి వల్ల హాస్టల్ సంస్కృతికి అనుగుణంగా నడుచుకుంటూ ర్యాంకుల కోసం పోరాడుతున్న ప్రతి ఐఐటీ స్టూడెంట్ కథే ఈ సినిమా అని చిత్రబృందం వెల్లడించింది. ట్రైలర్ సోమవారం విడుదలైంది. దర్శకుడు గ్రోవర్ తన ఎక్స్ ఖాతాలో 'నా దర్శకత్వంలో వస్తున్న తొలి సినిమాకు చెందిన ట్రైలర్ ఇది. ఫిబ్రవరి 23న ప్రేక్షక ప్రపంచంలోకి వస్తున్నది' అని పేర్కొన్నారు. ఈ చిత్రంలో ముఖ్య తారాగణం: బోధిసత్వ శర్మ, సమతా సుదీక్ష, షీబా చద్దా, గీతా అగర్వాల్ శర్మ తదితరులు, నిర్మాతలు: సంజయ్ రౌత్రాయ్, సరితా పాటిల్, గాయత్రి ఎం.

## మ్యూజిక్ షాప్ మూర్తి

విలన్, కమెడియన్‌గా ప్రేక్షకులను సుపరిచితుడైన అజయ్ ఘోష్ ఓ విభిన్నమైన కథతో సినిమా చేస్తున్నారు. చాందినీ చౌదరి, అజయ్‌ఘోష్ ప్రధాన పాత్రల్లో 'మ్యూజిక్ షాప్ మూర్తి' పేరుతో ఓ సినిమా తెరకెక్కుతున్నది. శివ పాలగుడు దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి హర్ష గారపాటి నిర్మాత. చిత్రీకరణ పూర్తయింది. ఆదివారం టైటిల్‌తో పాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో అజయ్‌ఘోష్ డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తున్నారు. పూర్తి వినోదాత్మక చిత్రమిదని, సరికొత్త కాన్సెప్ట్‌తో ఆకట్టుకుంటుందని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: శ్రీనివాస్ బెజుగమ్, సంగీతం: పవన్, దర్శకత్వం: శివ పాలడుగు.





టీజీ విశ్వప్రసాద్, అనుపమ, రవితేజ, కావ్య థాపర్, కార్తీక్



## సరికొత్త గెటప్‌లో కనిపిస్తాను

'ఈ సినిమాలో నాకు బాగా నచ్చిన గెటప్‌లో కనిపిస్తాను.ఈ లుక్ తీసుకురావడానికి మూడు నెలలు పట్టింది. ఫస్ట్‌టైం సరికొత్త మేకోవర్‌తో కనిపించబోతున్నా. తప్పకుండా ఈ సినిమా ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచుతుంది' అన్నారు రవితేజ. ఆయన కథానాయకుడిగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన 'ఈగల్' చిత్రం ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. రవితేజ మాట్లాడుతూ 'ఈ సినిమాలో ప్రతీ క్యారెక్టర్ బాగుంటుంది. పీపుల్ మీడియా నాకు హోమ్ ప్రొడక్షన్ లాంటిది. ఈ బ్యానర్‌లో ఎన్ని సినిమాలు చేయడానికైనా సిద్ధమే' అన్నారు. దాదాపు 300 మంది టీమ్ ఈ సినిమా కోసం పనిచేశారని, ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుందని దర్శకుడు తెలిపారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ 'రవితేజతో మా సంస్థకిది మూడో సినిమా. ఈ సినిమాలో అద్భుతమైన యాక్షన్‌తో పాటు చక్కటి సందేశం ఉంటుంది' అన్నారు. ఈ సినిమాలో తన పాత్రను తీర్చిదిద్దిన విధానం కొత్తగా ఉంటుందని కథానాయిక అనుపమ పరమేశ్వరన్ చెప్పింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.



నాగచైతన్యతో దర్శకుడు చందు మొండేటి

## రియల్ లొకేషన్స్‌లో 'తండేల్'

కెరీర్ ఆరంభం నుంచి కథాంశాల్లో వైవిధ్యానికి ప్రాధాన్యతనిస్తారు యువహీరో నాగచైతన్య. తాజా చిత్రం 'తండేల్'లో ఆయన జాలరి పాత్రలో కనిపించబోతున్న విషయం తెలిసిందే. చందూ మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమా నిర్మాణం నుంచే ఆసక్తిని రేకెత్తిస్తున్నది. సాయిపల్లవి కథానాయికగా నటిస్తున్నది. ఈ సినిమాకు సంబంధించిన కీలక షెడ్యూల్ ఇటీవలే పూర్తయింది. సాయిపల్లవితో పాటు ప్రధాన తారాగణంపై ముఖ్య ఘట్టాలను చిత్రీకరించామని దర్శకుడు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వర్కింగ్ స్టిల్స్‌ను విడుదల చేశారు. అనుకోని పరిస్థితుల్లో పాకిస్థాన్ సైన్యానికి చిక్కిన ఓ జాలరుల బృందానికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? పాకిస్థాన్ సైన్యం చేతిలో బందీలుగా మారిన వాళ్లు ఎలా బయటపడ్డారన్నది సినిమాలో ఆసక్తికరంగా ఉంటుందని, దేశభక్తి, ప్రేమ అంశాలతో ఆకట్టుకుంటుందని చిత్రబృందం పేర్కొంది. యథార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. రియల్ లోకేషన్స్‌లో షూటింగ్ చేసినట్లు నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: షామ్‌దత్, సంగీతం: దేవిశ్రీప్రసాద్, సమర్పణ: అల్లు అరవింద్, నిర్మాత: బన్నీ వాసు, రచన-దర్శకత్వం: చందూ మొండేటి.

## అదే ఈ స్క్రిప్ట్‌లో ఉన్న బలం



ఈ ఏడాది ప్రారంభంలోనే టాలీవుడ్‌కు మరో విజయాన్ని అందించింది 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమా. సుహాస్, శివాని నాగారం జంటగా నటించిన ఈ చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలు సంయుక్తంగా నిర్మించాయి. దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహించగా, శరణ్య ప్రదీప్, నితిన్ కీ రోల్స్ చేశారు. ఈ సినిమా సక్సెస్ మీట్ సోమవారం హైదరాబాద్‌లో జరిగింది. డైరెక్టర్ దుశ్యంత్ మాట్లాడుతూ.. 'ఇలాంటి కథలు ఎవరైనా రాస్తారు. ప్రొడ్యూస్ చేసే ధైర్యం ఉన్నవాళ్లు కావాలి. నిర్మాతలతోపాటు కథను నమ్మిన హీరో సుహాస్‌కు థ్యాంక్స్' అని చెప్పారు. 'ఈ సినిమాలో హీరోతోపాటు మిగతా క్యారెక్టర్స్‌కు ఇంపార్టెన్స్ ఉంది. అదే ఈ స్క్రిప్ట్‌లో ఉన్న బలం. అందుకే ఈ విజయం' అని హీరో సుహాస్ అన్నారు. అమ్మానాన్నల తర్వాత తాను రుణపడి ఉండేది డైరెక్టర్ దుశ్యంత్‌కే అని హీరోయిన్ శివాని తెలిపారు. ఇంకా మిగతా యూనిట్ సభ్యులంతా కార్యక్రమంలో మాట్లాడారు.

## విద్యారంగ అక్రమార్కులపై పోరాటం



జ్యోతిక ప్రధాన పాత్రలో ఎస్వై.గౌతమ్ రాజ్ దర్శకత్వంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్.ప్రకాశ్, ఎస్ఆర్.ప్రభు నిర్మించిన తమిళ చిత్రం 'రాక్షసి'. ఐదేళ్ల క్రితం తమిళనాట విడుదలైన ఈ చిత్రం చక్కటి ఆదరణ పొందింది. తాజాగా ఈ చిత్రం తెలుగులో 'అమ్మ ఒడి' టైటిల్‌తో విడుదలఅవుతున్నది. వడ్డి రామానుజం, వల్లెం శేషారెడ్డి నిర్మాతలు. సోమవారం ట్రైలర్ విడుదలైంది. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చే టీచర్‌గా జ్యోతిక నటించారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించేవారికి ఆమె ఒక రాక్షసి అంటూ జ్యోతిక పాత్రను పరిచయం చేస్తున్న ట్రైలర్ సినిమాపై ఆసక్తి పెంచేలా ఉంది. నాగినీడు హరీశ్ పేరడి, పూర్ణిమ భాగ్యరాజ్, సత్యన్ ముఖ్యపాత్రలు పోషించారు. డబ్బింగ్, సెన్సార్ అనంతరం రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.



సారా అలీఖాన్

## 'మర్డర్ ముబారక్' నేరుగా ఓటీటీలోకి

పంకజ్ త్రిపాఠి, సారా అలీఖాన్, విజయ్ వర్మ, కరిష్మా కపూర్, డింపుల్ కపాడియా, సంజయ్ కపూర్, టిస్కా చోప్రా, సోహైల్ నయ్యర్ ముఖ్య తారాగణంగా తెరకెక్కిన చిత్రం 'మర్డర్ ముబారక్'. హోమీ అడజానియా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా మాడాక్ ఫిల్మ్స్ పతాకంపై తెరకెక్కుతున్నది. ఈ మిస్టరీ థ్రిల్లర్ నేరుగా ఓటీటీ వేదికగా ప్రదర్శితం కానున్నది. ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను చిత్రబృందం సోమవారం విడుదల చేసింది. మార్చి 15 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ వెల్లడించారు. అనూజా చౌహాన్ రాసిన పుస్తకం 'క్లబ్ యు టు డెత్' ఆధారంగా రూపొందిన ఈ చిత్రంలో పంకజ్ త్రిపాఠి కేసు దర్యాప్తు చేసే పోలీస్ ఆఫీసర్‌గా నటించారు.



## అది మరచిపోలేని అనుభూతి

'కమల్‌హాసన్‌సార్ నా ఫేవరెట్ యాక్టర్. 'మహానది' సినిమా అంటే నాకు పిచ్చి. ఎన్నిసార్లు చూశానో లేక్కేలేదు. కమల్‌సార్‌ని చూస్తే చాలు అనుకునేదాన్ని. ఇప్పుడు ఆయన ప్రొడక్షన్‌లో నటిస్తున్నాను. ఆయనతో ఇప్పటివరకూ నటించే అవకాశం రానందుకు బాధగా ఉంది' అంటున్నది అందాలతార సాయిపల్లవి. ఆమె ప్రస్తుతం శివకార్తికేయన్ 'ఎస్‌కే 21'లో కథానాయికగా నటిస్తున్నది. ఆర్.మహేంద్రన్, వివేక్ కృష్ణానిలతో కలిసి కమల్‌హాసన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా గురించి ఇటీవల మీడియాతో ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది సాయిపల్లవి. ' ఈ సినిమా షూటింగ్ టైమ్‌లో కమల్‌సార్‌ని కలిశాను. ఆయన నవ్వుతూ పలకరించిన తీరు జీవితంలో మరిచిపోలేను. అదొక మెమరబుల్ ఎక్స్‌పీరియన్స్. ఇక ఇందులోని నా పాత్ర విషయానికొస్తే.. ప్రేయసిగా, భార్యగా, ఓ బిడ్డకు తల్లిగా రకరకాల పార్శ్వాలతో కూడుకున్న పాత్ర నాది. అరుదుగా మాత్రమే ఇలాంటి పాత్రలు దొరుకుతుంటాయి. తమిళంతోపాటు తెలుగులో కూడా ఓకేసారి విడుదలవుతుందీ సినిమా. అందరికీ నచ్చుతుందని అనుకుంటున్నాను' అని చెప్పింది సాయిపల్లవి. ఇదిలావుంటే.. రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రంలోని కథానాయిక పాత్ర కోసం చాలామంది హీరోయిన్లు ప్రయత్నించారని సమాచారం. అయితే, దర్శకుడు దృష్టిలో ఉన్న హీరోయిన్లు మాత్రం సాయిపల్లవి, రష్మిక మాత్రమేనట. వీరిద్దరిలో ఒకర్ని తీసుకోవాలని ఆయన గట్టిగా నిర్ణయించుకున్నారంట. అలా వీరిద్దరి మధ్య పోటీ నెలకొనగా.. చివరకు సాయిపల్లవినే ఈ పాత్ర వరించడం విశేషం. ఈ సినిమాతోపాటు తెలుగులో 'తండేల్', బాలీవుడ్‌లో 'రామాయణం' చిత్రాల్లో సాయిపల్లవి నటిస్తున్న విషయం తెలిసిందే.

## 'రాజా ది రాజా' ప్రారంభం

రుత్విక్ కొండకింది, విశాఖ దిమాన్ జంటగా నటిస్తున్న 'రాజా ది రాజా' చిత్రం సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. మణికాంత్ గెల్లి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని చాణక్య అద్దంకి, నిహారిక రెడ్డి నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్లాప్‌నిచ్చారు. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో కూడిన ప్రేమకథా చిత్రమిదని, నేచర్‌తో సంబంధం ఉన్న ఓ అంశం ఉంటుందని దర్శకుడు తెలిపారు. మంగళవారం నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామని జూన్ నెలలో రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నామని నిర్మాత చాణక్య అద్దంకి తెలిపారు. విష్ణు, రోహిణి, పృథ్వీ, మురళీశర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సురేష్ రగతు, సంగీతం: మార్క్ కె రాబిన్, నిర్మాణ సంస్థ: బృందావన్ క్రియేషన్స్, రచన-దర్శకత్వం: మణికాంత్ గెల్లి.







## యూనిక్ కాన్సెప్ట్‌తో 'సిద్ధార్థ్ రాయ్'

చైల్డ్ ఆర్టిస్ట్‌గా టాలీవుడ్‌లో దాదాపు స్టార్ హీరోలందరితో నటించిన దీపక్ సరోజ్ ఇప్పుడు యువ హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'సిద్ధార్థ్ రాయ్'. హరీశ్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి అగ్ర దర్శకుల వద్ద పని చేసిన వి.యశస్వి ఈ చిత్రానికి దర్శకుడు. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ అండ్ విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం.1గా నిర్మాణమవుతున్నది. ఈ నెల 23న సినిమాను విడుదల చేయనున్నట్లు మేకర్స్ సోమవారం ప్రకటించారు. యూనిక్ కాన్సెప్ట్, కంటెంట్‌తో రూపొందిన ఈ చిత్రానికి ముఖ్య తారాగణం: దీపక్ సరోజ్, తన్వి నేగి, నందిని, ఆనంద్, కల్యాణి నటరాజన్, మాథ్యూ వర్గీస్, కెమెరా: శ్యామ్ కె.నాయుడు, సంగీతం: రథన్. సాహిత్యం: రామజోగయ్యశాస్త్రి, బాలాజీ, పూర్ణాచారి, వి.యశస్వి, నిర్మాతలు: జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన, కథ-స్క్రీన్‌ప్లే-మాటలు-దర్శకత్వం: వి.యశస్వి.